న్యాయవాదులకు పోటీలు

క్యారమ్స్ ప్రారంభిస్తున్న జడ్జి బీ హుస్సేన్

బోధ్, జనవరి 24 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధ్ జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో బుధవారం న్యాయవాదులకు ఆటల పోటీలు నిర్వహించారు. జడ్జి బీ హుస్సేన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్ పాండే, సెక్రటరీ పంద్రం శంకర్, పీపీ శ్రీధర్, సాంస్కృతిక కార్యదర్శి కుమ్మరి విజయ్‌కుమార్, న్యాయవాదులు సుభాష్, మోహన్‌రావ్, అంగద్ కేంద్రె రూపేందర్ సింగ్, ఆడెపు హరీశ్, దమ్మాపాల్, జమీర్, కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి పీవోకు సన్మానం



పీవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఉట్నూర్, జనవరి 24 : ఐటీడీఏ ఇన్‌చార్జి పీవోగా బాధ్యతలు తీసుకున్న ఖుష్బు గుప్తాను బుధవారం నాల్గోతరగతి ఉద్యోగుల గౌరవ అధ్యక్షుడు కేబీసీ నారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలల వద్ద పనిచేస్తున్న వాచ్‌మన్లు ఎండలో పనిచేస్తున్నందున వారికి గదులు కట్టించాలని, వంట చేసేవారికి కట్టెల పోయ్యితో ఇబ్బందిపడుతున్నారని, సిలిండర్లు ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు నెలనెలా వేతనాలు రాక ఇబ్బందిపడుతున్నారని ఇన్‌చార్జి పీవోకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, హుస్సేన్, రాంచందర్, తిరుపతి, రాజలింగు, పోచం, భవాని, వసంత్, జంగు, వినాయక్, కమల, సునీత, ఇరమ్మ, సోనేరావు, రంభబాయి, అశోక్, నితిన్, బాలాజీ, మారుతి, మాన్కు, సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో ఎన్ సౌందర్య

ఇచ్చోడ, జనవరి 24 : అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాల నిర్వహణను బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఐసీడీఎస్ సీడీపీవో ఎన్ సౌందర్య అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించాలన్నారు. గర్భిణుల గృహ సందర్శన, మాతృ, శిశు మరణాలు సంభవించకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు మద్దతివ్వండి



ఎమ్మెల్యేశం కర్‌కువిన తిపత్రంఅం దజేస్తున్న జాగృతి సభ్యులు

ఎదులాపురం, జనవరి 24 : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతీ రావు పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇవ్వాలని భారత్ జాగృతి జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే అసెంబ్లీ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకులంగా స్పందించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో భారత్ జాగృతి సభ్యులు గోలి శంకర్, చెన్నసాయికృష్ణ, శ్రీపాదవార్ దీపక్, ప్రతాప్ తదితరులుఉ న్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ఎదులాపురం, జనవరి 24 : రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు లక్ష్మారెడ్డి, పడగంటి కిష్టయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌కు చెందిన శరత్ మాక్సి విజన్ కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు, పోలీస్ డిపార్ట్‌మెంట్(ఆరోగ్య భద్రత కార్డు కలిగినవారు), సింగరేణి ఉద్యోగులు, జర్నలిస్టులకు నగదు రహిత శస్త్రచికిత్స అందించనున్నట్లు తెలిపారు. అలాగే ఆరోగ్యశ్రీ సేవలు, హెల్త్ ఇన్యూరెన్స్ కార్డు ఉన్నవారికి చికిత్స చేస్తారని వివరించారు. ఈ శిబిరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2:30 గంటలకు వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 91339 00098, 91339 00054 నంబర్లనుసం ప్రదించాలని తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



పెర్సపెన్ పూజలో పాల్గొన్న మాజీ ఎంపీ గొడం నగేశ్

బోధ్, జనవరి 24 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎంపీ గొడం నగేశ్ అన్నారు. మహారాష్ట్రలోని ఇప్పగూడ గ్రామంలో బుధవారం నిర్వహించిన పెర్సపెన్ పూజకు ఆయన హాజరై, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, జ్యోతిరాం, తరంబకరావ్, జుగాదిరావ్, ఈశ్వర్, దేవరావ్, సుదర్శన్, భీంరావ్ పాల్గొన్నారు.

భరోసా కేంద్రాల్లో ఉద్యోగాలు..

- అర్హులు దరఖాస్తు చేసుకోవాలి
- ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వీకరణ
- ఎస్పీ గౌస్ ఆలం

ఎదులాపురం, జనవరి 24 : జిల్లాలో కొత్తగా ఏర్పాటు కాబోతున్న భరోసా కేంద్రాల్లో తాత్కాలిక ప్రాతిపాదికన ఎంపిక కోసం ఆసక్తి ఉన్న యువత దరఖాస్తు చేసుకోవాలని ఎస్పీ గౌస్ ఆలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్(షీ టీం, భరోసా) అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు తాత్కాలికంగా ఉద్యోగాలను ఎంపిక చేస్తున్నామని వివరించారు. భరోసా కేంద్రంలో ఐదు కేటగిరిల్లో (కౌన్సిలర్-1, సెంటర్ కో ఆర్డినేటర్-1, సపోర్ట్ పర్సన్స్-2, రిసెప్షనిస్ట్-1, ఏఎన్ఎం-1) ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అన్నిటికీ మహిళాలే అర్హులని వెల్లడించారు. కౌన్సిలర్ సెంటర్ కో ఆర్డినేటర్‌కు 25 నుంచి 45 ఏండ్ల లోపు వారు అర్హులని పేర్కొన్నారు. విద్యార్హత ఎంఎస్సీ, ఎంఏ సైకాలజీ ,మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ ఉండాలని, మహిళలు, పిల్లలకు సైకో-సోషల్ కౌన్సెలింగ్ అందించడంలో రెండేండ్ల అనుభవం ఉండాలని వివరించారు. ఎంపికైతే రూ.30 వేల జీతం ఉంటుందని తెలిపారు. సపోర్ట్ పర్సన్ పోస్టుకు 25 నుంచి 35 ఏండ్లలోపు వారు అర్హులని, వేతనం రూ.20వేలు ఉంటుందని పేర్కొన్నారు. సోషల్ వర్క్, చైల్డ్ డెవలప్‌మెంట్, సైకాలజిస్ట్ పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ చదివిన వారు, అలాగే ఏడాది అనుభవం గలవారు అర్హులని తెలిపారు. రిసెప్షనిస్ట్‌కు 25 నుంచి 35 ఏండ్లలోపు వారు అర్హులని, వేతనం రూ.15వేలు ఉటుదని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్, కంప్యూటర్ లిటరేట్ అయి ఉండాలని తెలిపారు. అకౌంటింగ్ సాఫ్ట్‌వైర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధన్యత ఉంటుందని, రెండేండ్ల అనుభవం గలవారు అర్హులని పేర్కొన్నారు. ఏఎన్ఎం పోస్ట్‌కు 25 నుంచి 35 ఏండ్లలోపు లోపు వారు అర్హులని, వేతనం రూ.16 వేలు ఉంటుందని తెలిపారు. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం ఉండాలని, గైనకాలజిస్ట్, పిడియాట్రిషియన్ సర్జన్ వద్ద రెండేండుల పనిచేసిన అనుభవం ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారులు పూర్తి సమాచారంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో డీసీఆర్బీ సెక్షన్‌లో ఎస్ఐ హాకీంకు ఫిబ్రవరి 1వ తేదీలోగా అందజేయాలని సూచించారు. ఇతర వివరాలకు 87125 66264 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఏర్పాట్లుప రిశీలిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. ఎస్పీ హెడ్‌క్వార్టర్స్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 2024 లో పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో 6 ప్లాటూన్‌లతో ఆర్ఐ సీఐ నవీన్ సారథ్యంలో స్పెషల్ పార్టీ, ఏఆర్, హోంగార్డ్స్, ఎన్‌సీసీ కెడెట్లు పరేడ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ముఖ్య అతిథుల కోసం వేదికను అత్యంత సుందరంగా అలంకరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు, అతిథులు, సిబ్బంది, స్టాల్స్, శకటాల ఏర్పాటుకు ఎలాంట ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్
- పోలీస్ అధికారులతో సమావేశం

మాట్లాడుతున్నజి ల్లా ప్రధాన న్యాయమూర్తివీ ఆర్ఆర్‌వర ప్రసాద్

ఎదులాపురం, జనవరి 24 : మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డీఎల్ఎస్ఏ చైర్మన్ డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కోర్టులోని సమావేశ మందిరంలో బుధవారం పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూరిత మాట్లాడారు. కక్షిదారులు కోర్టు చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథాచేసుకోవద్దనే ఉద్దేశంతోనే లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ అత్యధిక కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని పోలీసులకు తెలిపారు. సివిల్, బ్యాంక్, ఫ్యామిలీ కేసులు తదితర వాటిని పరిష్కరిచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు డాక్టర్ శివరాంప్రసాద్, ప్రమీల జైన్, దుర్గారాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, శ్రీనివాస్ జీ, పీపీలు, సీఐ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ఉట్నూర్ ఆర్డీవో జీవాకర్‌రెడ్డి
- రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

ఉట్నూర్, జనవరి 24 : కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 2లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉట్నూర్ ఆర్డీవో జీవాకర్‌రెడ్డి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన యువతీయువకులకు ఓటు హక్కు పొందే అధికారం రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డిప్యూటీ తహసీల్దార్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్నఆ ర్డీవో జీవాకర్‌రెడ్డి

ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేత

ఎదులాపురం, జనవరి 24 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, నిపుణులు తయారు చేసిన ఆల్ఇన్‌వన్ బుక్స్‌ను ఉచితంగా అందిస్తున్నామని ఏఐఎంఐఎం పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ అన్నారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని బాలక్ మందిర్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ చేశారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరవగా, పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదోతరగతి మైనార్టీ విద్యార్థులకు అనేక సంవత్సరాలుగా ఎంఐఎం ఆధ్వర్యంలో నిపుణులతో తయరు చేసి, ఆల్ ఇన్ వన్ బుక్స్ ముద్రించి అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదవి పరీక్షలోల మంచి మార్కులుతో పాస్ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు నజీర్ అహ్మద్, పాఠశాల హెచ్ఎం హూర్‌బాన్, పార్టీ నాయకులు షానవాజ్, ఇనాయత్, సిరాజ్‌ఖద్రి, షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్ అందజేస్తున్న ఎంఐఎంపార్టీ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్

బాలికల హక్కులు సంరక్షించాలి

మాట్లాడుతున్న క్షమాదేశ్ పాండే

జైనథ్, జనవరి 24 : ప్రతి ఒక్కరూ బాలికల హక్కులను సంరక్షించాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల అడలో బుధవారం నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న మోసాలు, వాటిని ఎదుర్కొనే నేర్పులను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుణవంత్‌రావ్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికలు బ్యాలెట్ విధానంలో నిర్వహించాలి

ఆదిలాబాద్ రూరల్, జనవరి 24 : రానున్న పార్లమెంట్ ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహించాలని భారత్ ముక్తి మోర్చా జిల్లా అధ్యక్షుడు గణేశ్ మెకానే డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈవీఎం హటావో, దేశ్ బచావో నినాదంతో ఈ నెల 31న ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిషన్ ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఎదులాపురం, జనవరి 24 : ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఆయన ఛాంబర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఏడీఏ రమేశ్, సంఘం అధ్యక్షుడు ఎండీ అష్రఫ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సభ్యులు భగత్ రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, సంధ్య, అరుణ తదితరులున్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం

తాంసి, జనవరి 24 : ఆడ పిల్లలు ఉన్నత విద్య పొందితేనే హక్కులు, సమానవత్వం సాధ్యమని సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్, రిటైర్డ్ ప్రొఫెసర్ విజయ్ బాబు అన్నారు. తాంసి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీకాంత్, మహిత ఎన్జీవో కో-ఆర్డినేటర్ ఇమ్రాన్, వర్ష, సఖి కేంద్రం, షీ టీం సభ్యులు సరస్వతి, సుశీల, ఎస్‌వో అరుణ, తులసీరామ్, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలి

ఉట్నూర్, జనవరి 24 : ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మారాయని, వాటిలోనే విద్యార్థులు చేరాలని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వామి సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అధ్యాపకులు సంగీత, శ్రావణి, శ్రీధర దేవి, రవి కిరణ్, రవీందర్, రాజశేఖర్, రాజు కుమార్, శ్రీనివాస్, తిరుపతి, ప్రవీణ్, శంకర్, దేవన్న, సుధాకర్, జావిద్, నసీర్, కార్తిక్, రాజు, నవీన్, శ్వేత, జోహరా ఫాతిమ, దినేష్, హంసరాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి గ్రౌండింగ్ రుణాల తనిఖీ

బోధ్, జనవరి 24 : మండల కేంద్రంలో సౌభాగ్య స్త్రీనిధి రుణాలు పొంది వ్యాపారం చేస్తున్న దుకాణాలను బుధవారం స్త్రీనిధి రీజినల్ మేనేజర్ పూర్ణచందర్ తనిఖీ చేశారు. రుణాలను ఎలా వినియోగిస్తున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతినెలా రుణాల కిస్తులను తప్పకుండా చెల్లించాలని సూచించారు. మహిళలు కిరాణా దుకాణాలను వారి భర్తలతో నడిపిస్తున్న తీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏపీఎం మాధవ్ ఉన్నారు.

కొలాం ఆవాసాల్లో వైద్య పరీక్షలు

శాంతినగర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

భీంపూర్, జనవరి 24 : భీంపూర్ మండలం శాంతినగర్, జలకొరి తదితర కొలాం ఆవాసాల్లో బుధవారం భీంపూర్ పీహెచ్‌సీ వైద్య బృందం పరీక్షలు నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులపై పరీక్షలు చేశారు. అవసరమైనవారికి మందులు ఇచ్చి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి నిఖిల్‌రాజ్, హెచ్ఈవో లింగం పల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది ప్రవీణ, సుజాత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి డ్రైవర్లు వెన్నెముక

డ్రైవర్‌నుస న్మానిస్తున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సోలేమాన్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 24 : ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చించడంలో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని, సంస్థకు వెన్నెముక లాంటివారని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సోలేమాన్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో బుధవారం డ్రైవర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు గులాబీ పూలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

అధ్యాపకుడికి డాక్టరేట్

జైనథ్(బేల), జనవరి 24 : బేల మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కళాశాల అధ్యాపకుడు గెడం ప్రవీణ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగం నుంచి డాక్టరేట్ లభించింది. మాయదేవి పర్యవేక్షణలో 'ఎక్స్పి సాదికే హిందీ ఉపన్యాస్ మే ఆదివాసీ జన్ జీవన్' అంశంపై పరిశోధన చేశారు. కంగార్పూర్ గ్రామానికి చెందిన గెడం ప్రవీణ్, ఇటీవలే నాగార్జున విశ్వ విద్యాలయం నుంచి మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉస్మానియా నుంచి పీహెచ్‌డీ సాధించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల చైర్మన్ పవన్ కుమార్ అగర్వాల్, ప్రిన్సిపాల్ వరప్రసాద్‌రావ్ అభినందించారు.

ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

కోర్టుకు హాజరైనతుడుం దెబ్బనా యకులు

బోధ్, జనవరి 24 : చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్ అన్నారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక ఉద్యమంలో సిరికొండ మండల పోలీసులు వారిపై వేసిన కేసులో భాగంగా బుధవారం తుడుందెబ్బ నాయకులు బోధ్‌లోని జూనియర్ సివిల్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాజ్యంగబద్ధంగా తమ ఉద్యమాన్ని ప్రజ, న్యాయ, రాజకీయ పోరాటాలతో లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఎంతటి త్యాగానికైనా వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన వారిలో సిరికొండ ఎంపీపీ పెందూర్ అమృత్‌రావ్, సర్పంచ్‌లు పెందూర్ అనిల్, పెందూర్ భగవంత్‌రావ్, కుమ్రం భీం కమిటీ అధ్యక్షుడు కొట్నాక్ పాండు, తుడుందెబ్బ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్రం యాదవ్‌రావ్ ఉన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

బోధ్, జనవరి 24 : విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని డాక్టర్ సాగర్ అన్నారు. అనీమియా ముక్త భారత్ ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, ఫార్మాసిస్ట్ ఓం ప్రకాశ్, ఏఎన్ఎంలు సుజాత, మనీష, సుమంగళ, శారద, శోభ, ప్రమీల, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ..

ఎదులాపురం, జనవరి 24 : ఆదిలాబాద్ రూరల్ మండలం అడ్డగుట్ట (కొలాంగూడ)లో బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి సందర్శించారు. అక్కడి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో నివాసిస్తున్న 20 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే జన్‌మన్ పథకంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆమె వెంట కొలాం సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు కొడప సోనేరావ్, కుమ్రం సూరు యువసేన జిల్లా అధ్యక్షుడు కుమ్ర రాజు తదితరులున్నారు.

భక్తుల పాదయాత్ర

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 24 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు రాణి అన్నారు. సిరికొండ మండలకేంద్రం నుంచి ఇచ్చోడ మండలంలోని పట్వారీగూడ రామ్ మందిరం వరకు బుధవారం సనాతన ధర్మ సేవా సమితి భక్తులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు నవనీత, పద్మ, అక్షయ, లక్ష్మి పాల్గొన్నారు.

పత్రాలు కలిగిన కలపను వాడాలి

కలప పత్రాలనుప రిశీలిస్తున్న అధికారి వాహబ్ అహ్మద్

ఇచ్చోడ, జనవరి 24 : నూతనంగా ఇండ్లు నిర్మించుకునే యజమానులు ఫారెస్ట్ అధికారుల అనుమతి ఉన్న కలపను వాడాలని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి వాహబ్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న ఇండ్ల వద్దకు వెళ్లి, అనుమతి పత్రాలను పరిశీలించారు. ఎవరైనాఅక్రమ కలప నిల్వ చేసి, రవాణా చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అటవీ ప్రాంతం నుంచి ఇసుక, మొరం తరలించిన అటవీ శాఖాధికారులకు సమాచారం అందించాలని, వారి గుర్తింపును గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి గులాబ్ సింగ్, బీట్ ఆఫీసర్లు సజన్ లాల్, శ్యాం, అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు బస్సు ప్రారంభం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 24 : మహాలక్ష్మి పథకం కింద ఆదిలాబాద్-హైదరాబాద్ నిత్యం ఆర్టీసీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వీసు ఆదిలాబాద్-హైదరాబాద్‌కు ప్రతిరోజు ఉదయం 5 గంటలకు, రాత్రి 9:30 గంటలకు, అలాగే హైదరాబాద్-ఆదిలాబాద్‌కు మధ్యాహ్నం ఒంటి గంటకు, రాత్రి 8 గంటలకు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 24 : రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం రోడ్డు భద్రత, ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీతో కలిసి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులపై ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి నియంత్రణకు ముందస్తు చర్యల్లో భాగంగా సూచిక బోర్డులను వెంటన